

# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 16 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8




# వైద్య రంగానికి పెద్ద పీట

**ప్రయివేట్‌కు ధీటుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సౌకర్యాలు**

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం ప్రభుత్వ వైద్యకళాశాల తరగతులను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన కేసీఆర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 15(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేసి వైద్య విద్యలో సిఎం కేసీఅర్ నవశకానికి నాంది పలికారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు, ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలో 9 నూతన వైద్య కళాశాలలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. నూతన వైద్య కళాశాలల్లో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఉండగా, ఖమ్మం వైద్య కళాశాల లెక్చర్ హాల్ నుండి మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఒకేరోజు 9 ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలలో తరగతులు ప్రారంభించి ముఖ్యమంత్రి కెసిఆర్ తన మార్కును చూపించారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాలలలో తరగతులను సీఎం కేసీఆర్ ప్రారంభించారని ఆయన అన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో జిల్లాలో కలిగే ప్రయోజనాలను, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉండే హాస్పిటల్లో అందే వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాలు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.166 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. పాత కలెక్టరేట్, పౌరసరఫరాలు, ఈవిఎం గోడౌన్, గిరిజనాభివృద్ధి, రోడ్లు భవనాల శాఖల భవనాలను రెన్నోవేషన్ చేపట్టి, రూ. 8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లు, మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్ లు, డిసిక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, బాలికల హాస్టళ్లుగా అద్భుతంగా సకల సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు. గతంలో రాష్ట్రంలో కేవలం 3 మెడికల్ కాలేజీలు ఉంటే, నేడు తెలంగాణ లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 26 వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఏటా 10 వేల మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణ వైద్య రంగానికి వేదికగా నిలువనుందన్నారు. ప్రైవేటు 2లో..

# పేదొడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకే గృహలక్ష్మీ

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ**



**ఖమ్మం, సెప్టెంబర్ 15(మనం బ్యూరో) :** పేద వాడి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకంను తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథక ఖమ్మం కార్పొరేషన్ లోని 2, 3, 4, 8, 26వ డివిజన్లు, రఘునాథపాలెం మండలం బూడిదంపాడు, ఈర్లపుడి గ్రామాల లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంజూరు పత్రాలు అందజేసి, గృహాలక్ష్మి పథక మంజూరు పంపిణి కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ఖమ్మం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు అదనంగా గృహాలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వారికి తమ సొంత ఇంటి కల ను నెరవేర్చామని అన్నారు. ఇప్పటికే వైఎస్ఆర్ నగర్ లో 230 ఇల్లు, టేకులపల్లిలో 2వేల ఇల్లు ఒకే సముదాయంలో నిర్మించి గేటేడ్ కమ్యూనిటీ తరహాలో అద్భుతంగా ఇల్లు నిర్మించి ఇచ్చామని అన్నారు. రామన్నపేట, వైఎస్సార్ నగర్, అల్లిపురం లలో నిర్మాణం జరుగుతున్నాయని వాటికి కూడా అర్హులైన పేదలకు పూర్తి పారదర్శకంగా అందిస్తామన్నరు. గడచిన అతితక్కువ సమయంలో నగరంలో 5వేల మందికి ఇల్లు నిర్మించామని, 4వేల మందికి జీవో నెం.58 ద్వారా పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చామని అన్నారు. గృహలక్ష్మీ పథకం పేదల కుటుంబాలను మెరుగుపరచడానికి, వారికి భద్రత, స్థిరత్వ భావనను అందించడానికి సహాయపడుతుందని, ఈ పథకం ద్వారా నిర్మాణ రంగంలో ఉద్యోగాలను సృష్టించడం ద్వారా పేదలకు పనులు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా మెరుగు పడుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.12,000 కోట్లు వెచ్చించి మొత్తం 4 లక్షల ఇళ్ల నిర్మాణానికి 2లో..

# 18 ఏళ్ళు నిండిన వారు ఓటరుగా నమోదు చేయించాలి

**– ఓటరు జాబితా పరిశీలకులు బి బాలమాయదేవి**




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 15 (మనంప్రతినిధి):** అక్టోబర్ 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఓటరు జాబితా పరిశీలకులు బి బాలమాయదేవి తెలిపారు . శుక్రవారం ఐడిఓసి మిని సమావేశపు హాలులో రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులతో నూతన ఓటర్లు నమోదు , ఓటరు జాబితాలో మార్పులు , చేర్పులు , మరణించిన ఓటర్లు తొలగింపు , స్వీప్ కార్యక్రమాలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2018 సంవత్సరంలో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 8,65,891 మంది ఓటర్లున్నారని , ఆగష్టు 21 , 2023 న ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 928983 మంది ఉన్నట్లు చెప్పారు . 2018 నుండి ఇప్పటి వరకు జిల్లాలో 63092 మంది నూతనంగా ఓటుహక్కు పొందినట్లు చెప్పారు . ఆగష్టులో ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితా తదుపరి 60335 మంది నూతన ఓటర్లుగా , మార్పులు , చేర్పులు , తొలగింపులకు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు . వచ్చిన అభ్యంతరాల్లో ఇప్పటి వరకు 28 వేలు విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు . మిగిలిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు . జిల్లాలో గుర్తించిన 9522 వైకల్యం ఉన్న ఓటర్లును మార్కింగ్ చేసినట్లు చెప్పారు . కొండరెడ్డి కుటుంబాలు 1045 ఉన్నాయని , వారిలో 692 మందికి 18 సంవత్సరాలు నిండగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టి నూతన ఓటర్లుగా నమోదు చేసినట్లు చెప్పారు . జిల్లాలో 18–19 సంవత్సరాలు వయస్సున్న 15331 మందిని గుర్తించామని 2లో..

# ప్రశాంతంగా టెట్ పరీక్ష

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 15(మనం బ్యూరో) :** జిల్లాలో శుక్రవారం ఉపాధ్యాయ అర్హత (టెట్) పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా జరిగిన పరీక్షలకు ఉదయం 54, మధ్యాహ్నం 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసి, పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉదయం సెషన్ పరీక్షకి 12923 మంది అభ్యర్థులకు గాను 10465 (80.98%) హాజరయ్యారు. 2458 (19.02%) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ పరీక్ష కు 10480 మంది అభ్యర్థులకు గాను, 9528 (90.92%) హాజరుకాగా, 952 (9.08%) మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం ఆర్జేసి డిగ్రీ కళాశాల, రికాబ్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు.



# బిఎస్పి ఆధ్వర్యంలో తెలంగాణ పునఃర్విముక్తి ప్రతిజ్ఞ దివస్ నిర్వహణ

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలంలో గడపగడపకు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ ఎస్ పి కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు సీయం కావాలి అనే కరపత్రాల పంపిణీ జరుగుతున్నది. ఈ సందర్భంగా కే.వి రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు నెలల్లో జరుగబోయే ఎన్నికల్లో, మరోసారి బహుజనులను మోసం చేసి, మాయ చేసి గెలవాలనే కుట్రలు ఆధిపత్య దోపిడి పార్టీలు చేస్తున్నాయి. అందుకోసం తెలంగాణలో సెప్టెంబర్ 17వ తేదీని కేంద్రంగా చేసుకొని అన్ని రాజకీయ ఆధిపత్య పార్టీలు కార్యాచరణ ప్రకటించాయి.సెప్టెంబర్ 17ను విమోచనం, విలీనం, విద్రోహం సమైక్యతా దినం అని ప్రకటించి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయి. కాబట్టి బహుజన వర్గాలకు చెందిన పేద ప్రజలు ఎవ్వరూ కూడా ఆధిపత్య పార్టీల కుట్రలకు బలికావద్దని బహుజన్ సమాజ్ పార్టీ అప్రమత్తం చేస్తున్నది. 1948 నుండి 2014 వరకు తెలంగాణ ప్రాంతం, దొరల ఆధిపత్యానికి, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నది చరిత్ర చెబుతున్న సత్యం. కానీ ఆ పోరాటాల వల్ల బహుజన వర్గాలకు న్యాయం జరగలేదు.తెలంగాణలో బహుజన వర్గాలకు నేటికీ నిజమైన స్వాతంత్ర్యం రాలేదు. రాష్ట్రంలోని సంపద, కాంట్రాక్టులు,



ఉద్యోగాలు, పదవులు, ఆస్తులు మళ్లీ దోపిడి దొరల చేతుల్లోకే చేరాయన్నారు. తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం రావడం అంటే జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కడం. ఇలాంటి స్వాతంత్ర్యం రావాలని, బహుజన తెలంగాణ సాధించాలని బహుజన్ సమాజ్ పార్టీ పోరాడుతున్నది.తెలంగాణలోని బహుజన సమాజమంతా ఈ పోరాటంలో పాల్గొని, దొరల పాలన అంతం చేసి, బహుజన పాలన తెస్తామని తెలుపుతూ సెప్టెంబర్ 17 దినాన్ని తెలంగాణ పునఃర్విముక్తి ప్రతిజ్ఞ దినం గా జరుపుకోవాలని బిఎస్పి పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో నల్లగట్ల రఘు , గాడిద దామోదర్ కేసుపాక కృష్ణ, పీక మల్లేష్, జబ్బ కృష్ణ , పాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపిన జనసేన

**పాల్వంచ, సెప్టెంబర్ 15 ( మనం న్యూస్):** అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ 5వ రోజు పాల్వంచ మండలం కేంద్రంగా చేస్తున్న సమ్మెకు జనసేన కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తిక్ మద్దతు తెలిపారు. పాల్వంచ మండలం కేంద్రం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు పాల్వంచ మండలం వైస్ ప్రెసిడెంట్ గజ్జల సంపత్ రాం వర్మ,వల్లపు వెంకటేష్ , పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ బ్రహ్మం, టౌన్ వైస్ ప్రెసిడెంట్ జూని భాయ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ ,పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం తదితరులు వారితో పాటు సమ్మెలో కూర్చొని మద్దతు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు కనీసం వేతనం 26 వేలు అందించాలని, దానితోపాటు ఉద్యోగం పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## మృతి చెందిన కుటుంబానికి ప్రమాద బీమా అందజేత

**దమ్మపేట, సెప్టెంబర్ 15(మనం న్యూస్) :** మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన నల్లగుళ్ల సీతారాం గత నెలలో ప్రమాదవశాత్తు మృతిచెందగా దమ్మపేట గ్రామీణ వికాస్ బ్యాంకులో ప్రమాద బీమా బ్యాంకు వారికి ప్రియమియం వెయ్యి రూపాయలు చెల్లించడంతో ప్రమాద బీమా క్లైమా 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు గ్రామీణ వికాస బ్యాంకు అడిషనల్ మేనేజర్ ఎం ఉదయ్ తెలియజేశారు ఈ సందర్భంగా శుక్రవారం రోజు సీతారామ కుటుంబానికి 20 లక్షల రూపాయల చెక్కును వారికి అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జి సునీల్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణారెడ్డి ఫీల్ ఆఫీసర్ కృష్ణ చారి అకౌంటెంట్ వరుణ్ రాజు ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ సర్పంచి మడకం దుర్గ బ్యాంకు సిబ్బంది కృష్ణ కుమార్ నాగేంద్రబాబు డ్వాక్రా సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ సమైక్య దినోత్సవం విజయవంతం చేయండి...

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య**

**కరకగూడెం సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నడిబొడ్డులో ఉన్న జిల్లా కార్యాలయం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ న్నపాక శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సెప్టెంబర్ 17 జాతీయ సమైక్య దినోత్సవం పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సర్పంచులు



ఎంపీటీసీలు జడ్పిటిసిలు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ప్రజలు కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు యువజన నాయకులు భారీగా తరలివచ్చి జాతీయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ వర్కర్లకు మాజీ ఎమ్మెల్యే తాటి సంఘీభావం

**దమ్మపేట, సెప్టెంబర్ 15(మనం న్యూస్) :** మండలంలో అంగన్ వాడి. వర్కర్స్ అండ్ హెల్పర్స్



తలపెట్టిన సమ్మె ఐదో రోజు చేరింది , అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్ వాడి వర్కర్స్ కాదు అంగన్ వాడి. ఉద్యోగులు అనే సంబోధించాలని మీ అందరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మీ న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ ఏఐటీయూసీ మండల నాయకులు బెజవాడ రాము, జిల్లా నాయకులు పిట్లం అర్జున్ పాల్గొన్నారు.

## గోపాలమిత్రకు పరామర్శ

**వైరా రూరల్, సెప్టెంబర్ 15(మనం న్యూస్) :** ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కి గురి అయిన కొణిజర్ల మండలం కొత్త కాసారం గోపాలమిత్ర రాచబండి కృష్ణయ్య ను శుక్రవారం



ఖమ్మం జిల్లా గోపాలమిత్ర అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శేషగిరిరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, వైరా మండల అధ్యక్షులు ఎక్కిరాల ప్రభాకర్, సభ్యులు గొడ్ల నరేష్ తదితరులు ఉన్నారు.

## పేదొడి సొంత ఇంటి కల

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక రూపొందించిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గం కు 3వేల ఇళ్లను నిర్మించనున్నామని, ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 4వేల ఇళ్లకు దరఖాస్తులు రాగా ఇప్పుడు రెండు వేల ఇళ్లకు మంజూరు పత్రాలు అందిస్తున్నామని, రెండవ విడతలో మళ్ళీ మిగిలిన రెండు వేల ఇళ్లను కూడా అందిస్తామని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. గృహలక్ష్మి పథకం మంజూరైన లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయా పత్రాలను మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు కట్టుకోవాలనే కల ఉంటుందని అన్నారు. గతంలో ఇండ్ల స్థలాలు అసైన్డ్ చేసినట్లు, 3 వేల మందికి జీవో 58 క్రింద పట్టాలు అందజేసినట్లు ఆయన అన్నారు. జిల్లాకు 15500 గృహాలక్ష్మి ఇండ్లు మంజూరు అయినట్లు, ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఉన్నట్లు, దీనిక్రింద ప్రతి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే మంచిరోజు చూసుకొని పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. బేస్ మెంట్ వరకు లక్ష, రూఫ్ లెవల్ వరకు వస్తే మరో లక్ష, పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు గృహాలక్ష్మి క్రింద అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అర్డిఓ జి. గణేష్, తహశీల్దార్ స్వామి, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జడ్పిటిసి ప్రియాంక, ఖమ్మం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిని వారు...

(మొదటి పేజీ తరువాయి)

, వారందరిని నూతన ఓటర్లుగా నమోదు చేసినట్లు చెప్పారు . ఓటరు నమోదుపై కళాశాలల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు . విద్యార్థులకు ఓటుహక్కు కల్పనకు ఆయా కళాశాలల్లో అంబాసిడర్లును నియమించి నమోదుకు చర్యలు చేపట్టాలని సూచించారు . తొలగింపు ప్రక్రియకు వచ్చిన దరఖాస్తుల విచారణ ప్రక్రియపై బూతు అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు రిమార్కులు నమోదు చేయడంతో పాటు రికార్డులు బద్రపరచాలని చెప్పారు . తప్పులు లేని పరిపూర్ణమైన ఓటరు జాబితా రూపకల్పనకు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆమె చెప్పారు . ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక చేపట్టిన కార్యక్రమాలపై ఓటరు జాబితా పరిశీలకురాలు అభినందించారు . జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో జనవరి 2023 నాటికి 928941 మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు జారీ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు . నూతనంగా నమోదైన 53470 మందికి గుర్తింపు కార్డులు జారీకి వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు . ఎన్నికల గుర్తింపు కార్డులు పోస్టల్ ద్వారా వారి ఇంటికే పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు . 18 సంవత్సరాలు నిండిన యువతీ , యువలను నూతన ఓటరుగా నమోదు చేసేందుకు కళాశాలలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ ద్వారా నమోదు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు . నూతన ఓటర్ల నమోదు , మార్పులు , చేర్పులు , మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపుకు ఆగష్టు 26 , 27 సెప్టెంబర్ 2,3 తేదీల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 2020 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన విద్యార్థుల జాబితా , అలాగే కళ్యాణలక్ష్మి , షాదిముబారక్ ద్వారా ఆర్థిక సాయం పొందిన జాబితా ప్రకారం నూతన ఓటర్లుగా నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు . ఈ నెల 19 వ తేదీ వరకు ముసాయిదా ఓటరు జాబితాలో అభ్యంతరాలను స్వీకరిస్తామని వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పూర్తి చేయనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో ఐటిడిఏ పిట ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ రాంబాబు , కొత్తగూడెం , భద్రాచలం ఆర్డీఓలు శిరీష , మంగిలాల్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య , అన్ని మండలాల తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి పెద్ద పీట

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ వైద్య కళాశాలలో సదుపాయాల కల్పన చేయడం జరిగిందని మంత్రి వివరించారు. విద్యార్థులు తమ కోర్స్ ను పట్టుదల, అంకితభావంతో పూర్తి చేసి తల్లిదండ్రుల కల నెరవేర్చి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులను ప్రజలు దేవునిలో పోలుస్తారని, విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తరువాత భాద్యతగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య విద్యలో చేరిన తొలి బ్యాచ్ విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ కళాశాల మంజూరు చేసి ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఅర్ కి జిల్లా ప్రజల తరుపున మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ రాకపోయినా పార్టీ విధేయుడినే

-- మదన్ లాల్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-- వైరా శాసనసభ్యులు లావుగా రాములు నాయక్



**కారేపల్లి, సెప్టెంబర్15 (మనం న్యూస్)** ;వైరా టికెట్ రాకపోయినా పార్టీకి ఎప్పటికీ విధేయుడు గానే ఉంటానని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల కేంద్రమైన లక్ష్మీనరసింహ గార్డెన్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ రాకపోయినా ఎటువంటి బాధ లేదని, ఎస్టీ రిజర్వేషన్ 10% పెంపుతో ఎస్టీల అందరి బిడ్డల భవిష్యత్తులో కేసీఆర్ క వెలుగులు నింపారన్నారు. ఎటువంటి శషబిషలకు తావు లేకుండా నియోజకవర్గంలోని టిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కేసీఆర్ పిలుపుతో అభ్యర్థిత్వం పొందిన మదన్లాల్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గతంలో గ్రామాలలో బాల్యవివాహాలు విరివిగా జరిగేవని, సమాచారం ఎక్కడో ఒకచోట వస్తేనే అధికారులు వాటిని అడ్డుకునే వారన్నారు నేడు కళ్యాణ లక్ష్మి పథకంతో గ్రామాలలో బాల్యవివాహాలను అరికట్టగలిగామన్నారు. సమైక్య పాలనతో పోల్చుకుంటే విద్యా, వైద్యం, విద్యుత్తు, తోపాటు అన్ని రంగాలలో తెలంగాణలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. 200 రూపాయలు వస్తున్న పెన్షన్ను ఒక్కసారిగా 2000 రూపాయలకు పెంచి లబ్ధిదారులందరికి కెసిఆర్ ఆసరాగా నిలిచారని, నేడు ఇదే ఫింషన్ 4000 రూపాయల పెంపుతో లబ్ధిదారుల గౌరవం పెంపొందింది అన్నారు. గడపగడపకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు దయచేరాలని రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మెదడులో అనేక అస్త్రాలు ఉన్నాయని అవసరమైతే రెండు లక్షల సైతం ఆడబిడ్డలకు ఇచ్చేందుకు వెనుకాడేది లేదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా ఉందని ఉపాధి పరిశ్రమ రంగాలు ఏర్పాటు చేయాలనుకునే వారికి అతి తక్కువ కాలంలో అనుమతులు అందజేస్తూ ప్రోత్సాహకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వంగా ఉందన్నారు. సంక్షేమము అభివృద్ధి హై స్పీడ్ లో వెళ్లాలంటే కచ్చితంగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. మండలంలో 52 మంది లబ్ధిదారులకు52,06,032 లక్షల రూపాయల చెక్లను, 10 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 4,13,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పెద్ద బోయిన ఉమాశంకర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి ఆలయ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బాణోత్ కుమార్, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, అజ్మీర అరుణ భూక్యా రంగారావు, గుగులోత్ పద్మ, కుర్సం సత్యనారాయణ, మౌనిక, బాణోత్ బన్సీలాల్, ఆదినారాయణ, బిజ్జ రాము, కల్తీ భద్రమ్మ, , శంకర్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, బాణోత్ రమేష్, శంకర్, మూడ్ జ్యోతి, శివరాత్రి పార్వతి అచ్చయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనిఫ్, మండల మహిళ అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, సొసైటీ డైరక్టర్లు తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోషయ్య, డేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, నాయకులు అడపా పుల్లారావు, చెవుల చందు, బీసీ,మైనార్టీ సెల్ ల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ పాషా, ఉపసర్పంచ్ భూక్య చాందిని, యువజన నాయకులు ఎర్రబెల్లి రఘు, బాణోత్ కోటి, గుగులోత్ హారు, వీరన్న(చక్రం), జాల సాంబ, కరణ్ సింగ్, అంగోత్ మత్రు, గుగులోత్ మంగ్య, కల్తీ అరుణ్, వాంకుడొత్ సక్కు, జర్పుల చందర్, గుగులోత్ రమేష్, సతీష్, తోగరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# విజయభేరి సభను జయప్రదం చేయండి

– భారీగా జన సమీకరణ చేయాలి

– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఏన్కూరు, సెప్టెంబర్ 15(మనం న్యూస్):** ఈనెల 17న కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన విజయభేరి సభను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో విజయభేరి సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 17న హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పాల్గొంటారని తెలిపారు. 4.5 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని సోనియాగాంధీ తెలంగాణ ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి, ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు, 4.5 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవెర్చడానికి సోనియా గాంధీ రాష్ట్రానికి వస్తున్నారన్నారు. విజయభేరి సభను విజవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని, ముఖ్యంగా గిరిజన నియోజవర్గమైన వైరా నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాలోత్ రాందాస్ నాయక్, నియోజకవర్గ పిసిసి సభ్యులు, కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, శీలం వెంకట నర్సిరెడ్డి, తాళరి చంద్ర ప్రకాష్, మంగిలాల్ నాయక్, నియోజకవర్గ నాయకులు బానోతు విజయబాయి, పాలకుర్తి నాగేశ్వరరావు, రాంమ్మూర్తి నాయక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నరావు, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పోదిల హరినాథ్, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మండల మహిళా అధ్యక్షురలు ప్రభావతి రెడ్డి, తాళ్లూరి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యండ్రాతి సాయి రోహిత్, అశోక్ రెడ్డి, ఎరప నరసింహారావు, మహేష్, నరేష్, చిన్నస్వామి, శ్రీను, మీసాల నరసింహరావు, అయోధ్య, సామేలు, ఉప్పర్ల ఆనందప్రసాద్, తోటకూర గోపి, మేదరి వీర ప్రతాప్, అంజన్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం.. మీ సేవకే అంకితం!

– పదవి ఉన్నా లేకున్నా మీతోనే నా ప్రయాణం

– ఆశీర్వదించండి అండగా ఉంటా..

– బిఆర్ఎస్ వైరా అభ్యర్థి బానోత్ మదన్ లాల్

– ఏన్కూరులో భారీ ర్యాలీ

– అడుగు అడుగునా ఘన స్వాగతం

**ఏన్కూరు, సెప్టెంబర్ 15(మనం న్యూస్):** ఎన్నికల సమయంలో చాలామంది నాయకులు వచ్చి పోతుంటారని, కానీ మదన్ లాల్ అనే వ్యక్తి ఎప్పుడూ మీ మధ్యనే ఉంటూ, మీ కష్టసుఖాల్లో పాల్గొంటానని, నా జీవితం మీ సేవకే అంకితమని బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా మండల పరిధిలోని జన్నారం గ్రామంలో మదన్ లాల్ కు జడ్పిటిసి బాదావత్ బుజ్జి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ తల్లి ఆలయంలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి జన్నారం క్రాస్ రోడ్, ప్రధాన కూడలి మీదుగా కమ్మవారి కళ్యాణ మండపం వరకు బైకులు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బిఆర్ఎస్ పార్టీ వైరా అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ.. దేశం మొత్తం కేసీఆర్ సంక్షేమ పథకాల వైపు చూస్తుందని, ప్రతి పథకం ప్రతి కుటుంబానికి సీఎం కేసీఆర్ అందిస్తున్నారని, కేసీఆర్ పాలన అంటేనే సంక్షేమమని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఉచిత విద్యుత్, దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి, ఆసరా పింఛన్ లు, విదేశీ విద్య, రైతుబంధు, రైతుబీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, పట్టణ, పల్లె ప్రగతి వంటి అభివృద్ధి పథకాలతో ప్రజల హృదయాల్లో సీఎం కేసీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రైతుల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని, రుణమాఫీ గురించి మాట్లాడుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సీఎం కేసీఆర్ చేసిన రుణమాఫీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 70 లక్షల మంది రైతులకు ఒక పక్క రూ.73 వేల కోట్ల



రూపాయలు రైతుబంధు రూపంలో రైతుల ఖాతాలో జమ చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని, సగటు మానవులలో బాగా వెనుకబడిన కుటుంబాలకు దళిత బంధు, బిసి బంధు అందిస్తున్నారన్నారు. ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలకు సరైన పోషణ, ఆర్థికపరమైన ఆధారాలు లేని కుటుంబాల గురించి దేశంలోనే ఏ నాయకుడు ఆలోచించినటువంటి విధంగా కేసీఆర్ ఆలోచించి, ఆర్థికంగా ఎదిగేటువంటి సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. 60 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని చేసి చూపించారన్నారు. గర్భిణీలకు కావాల్సిన పౌష్టికాహారం అందిస్తూ, ప్రసవం అయితే ఆడపిల్లకు రూ.13 వేలు, మగబిడ్డకు రూ.12 వేలు అందజేస్తున్నారన్నారు. కేసీఆర్ కీట్ ఇచ్చి అండగా నిలిచారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పింఛన్ లు అందిస్తున్న ఘనత కేసీఆర్ ది అని, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్, నీటి ట్యాంక్ ఇచ్చి పెద్ద ఎత్తున మొక్కలు నాటి కాలుష్య నిర్మూలనకు పునాది వేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీకు శాసనసభ్యుడిగా ఉండి సేవ చేస్తానని, నా జీవితం ప్రజలకు అంకితమన్నారు. అందరం కలిసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, బానోత్ సరోజిని, నాయకులు యండ్రాతి మోహన్ రావు, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, ఏరువ నవీన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీరా రైలు, శంకర్, షేక్ నజీర్, కోరకప్పుల శ్రీను, రాకేష్, చెర్రీ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ లో 200 కుటుంబాలు చేరిక:ఏన్కూరు మండలంలో పలు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి బాణోత్ మదన్ లాల్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## చంద్రబాబుపై రాజకీయ వేధింపు కేసులు సరికాదు

### పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఏపీ ప్రభుత్వం రాజకీయ వేధింపుల కేసులు పెట్టడం దారుణమని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి కక్షపూరిత కేసులు సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. చంద్రబాబుపై ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## ఇళ్ల స్థలాల ప్లాట్లు పంచాలని తహశీల్దార్‌కు బిఎస్‌పి వినతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత మే నెల లో ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరించినారు, గ్రామసభ పెట్టి 130 సెలెక్ట్ చేసినారు, దీనిలో 80 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినారు మిగిలిన వారికి తరువాత ఇస్తాం అని తెలిపినారు.ఈ రోజు దాకా కూడ వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జోక్యం చేసుకుని అందరకీ 130 మందికీ ఒకే సారి ప్లాట్ల పంపిణీ చేయాలని తహశీల్దార్‌కు బిఎస్‌పి నేతలు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పూలే, కొమ్ము కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## పాముకాటుతో యువతి మృతి



**చర్ల, సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కోయ్యూరు పంచాయతీ పరిధిలోని క్రాంతిపురం గ్రామంలో పాము కాటుతో పొడెం జ్యోతి( 23) అనే యువతి మృతి చెందింది. తన ఇంట్లో నిద్రిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున కట్లపాము జ్యోతిని కాటేసింది. పాము కాటేసిందని గుర్తించిన కుటుంబ సభ్యులు భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందింది అని..మా గ్రామానికి సరైన రోడ్డు,కరెంటు లేక చాలామంది ఆసుపత్రికి వెళ్లే లోపే చనిపోతున్నారని ప్రభుత్వం స్పందించి గ్రామానికి రోడ్డు, కరెంటు కల్పించాలని గ్రామస్తులు కోరుకున్నారు..

## మండల స్థాయి క్రీడాలను ప్రారంభించిన... నోడల్ అధికారి జి మంజుల.

**.కరకగూడెం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి రెండు రోజుల క్రీడా పోటీలను ఈరోజు మండల నోడల్ ఆఫీసర్ జి మంజుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పిల్లలకు ఆటల వలన మానసిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఆమె అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు రెండు రోజులు జరిగే ఈ క్రీడా పోటీలలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి ఎస్. బాలసుబ్రమణ్యం, పిఇటిలు డాక్టర్.కె రఘు, వెంకట్రామయ్య, వి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు వాలీబాల్ , కబడ్డి గేమ్స్ నిర్వహించడం. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పైరవీలకే పరిమితమైన ప్రభుత్వ పథకాలు...

### ప్రభుత్వాన్ని విమర్శించిన జెడ్పీ చైర్మన్ కోరం

### అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలుచేయాలి



**ఇల్లందు, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత బిసి మైనార్టీ బందుల తో పాటు గృహలక్ష్మి పథకాలపై అధికార పార్టీ ప్రతినిధుల కనుసన్నంలోనే భారీ గా అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భద్రాది కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్.కోరంకనకయ్యమాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినదళితబందు,బీ.సీ,మైనారిటీ బందులతో పాటుగా గృహలక్ష్మి పథకాల్లో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కనుసన్నలతోనే భారీగా అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్. కోరం కనకయ్య వ్యాఖ్యానించారు..బీ.ఆర్.ఎస్ పార్టీ ఎలాగైనా మూడోసారి అధికారం చేపట్టాలనే మోసపూరిత వ్యూహంలో భాగంగా ప్రవేశపెట్టినదళిత,బీ.సీ,మైనారిటీ,గృహలక్ష్మి, పథకాల్లో నిజమైన లబ్ధిదారులకు కాకుండా అధికార పార్టీ పైరవీకారులు సూచించిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయడం వల్ల నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పడగానే నాడు దళితున్నే ముఖ్యమంత్రిని చేస్తా అని మోసపూరిత ప్రకటన చేసి గద్దెనెక్కి,నేడు దళితబంధు పథకం పేరుతో దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని,నిజంగా బీ.ఆర్.ఎస్ పార్టీకి దళితులపై చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారందరికీ ఏటువంటి లాభాపేక్ష ఆశించకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..గృహలక్ష్మి పథకాల్లో కేవలం మూడు రోజులు గడువు కేటాయించి,మద్యం షాప్ టెండర్లకు మాత్రం పదిహేను రోజులు గడువు కేటాయించిన విషయంలో ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చిందన్నారు.రాష్ట్రంలోని ప్రతీ పేదవానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,రానున్న ఎన్నికల్లో అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, బీ.సీ సెల్ అధ్యక్షుడు శంకర్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు మసూద్, మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీ.వీ భద్రం,మహబూబ్,వెంకట నారాయణ,కుక్కల వెంకటేశ్వర్లు,సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత, పూనెం కవిత, తాటి చుక్కమ్మ, చాట్ల భాగ్యమ్మ, ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద,బియ్యాని రజిని,బానోత్ రోజా,ఉప సర్పంచులు తాటి రాంబాబు,కుర్ర అరుణ, ఎల్లయ్య,మండల నాయకులు గూడా బాబురావు,రామిషెట్టి పోషయ్య, అరుకల రాజయ్య, ఇస్లావత్ నరేష్,బెజ్జంకి రాజం, ఎం.ఎ మోయిన్,బానోత్ శ్రీను,భూక్యా వీరన్న, పట్టణ, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## చంద్రబాబును అరెస్టు చేయడం బాధగా ఉంది

### – ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 15 (మనంప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం చాలా బాధగా ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయాలలో వ్యక్తిగత కక్షలు ఉండకూడదని, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా అరెస్ట్ చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఎటువంటి విచారణ చేయకుండా, అరెస్టు చేయడం సబబు కాదని తన ఉద్దేశంగా ఎమ్మెల్యే వనమా తెలిపారు. రాజకీయాలు రాజకీయంగానే చేయాలి కానీ వ్యక్తిగత విమర్శలకు రాజకీయాల్లో చోటు ఉండకూడదని వనమా తెలిపారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వాడిని కేంద్రం అనుమతి లేకుండా అరెస్టు చేశారంటే తనకు నమ్మబుద్ధి కావడం లేదని కచ్చితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హస్తం ఉందనేది జగమెరిగిన సత్యం అని వనమా ఆరోపించారు. ఆంధ్ర రాజకీయాల్లో బిజెపి పాలకపక్షం ప్రతిపక్షాలని ఆడుకుంటుందని వనమా వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతుతో అధికారంలోకి రావాలి తప్ప, ప్రజలిచ్చిన అవకాశాన్ని బట్టి ప్రజలకు సేవ చేయాలి, అంతేగాని అధికారంలో ఉన్నామని, వ్యతిరేకులను అణచాలంటే సబబు కాదని వనమా తెలిపారు. క్యాబినెట్ ఆమోదించిన తర్వాత అధికారులదే బాధ్యత ఉంటుంది. అధికారాలను వదిలేసి ఎఫ్ఐఆర్లో లేని చంద్రబాబును అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, చుంచుపల్లి ఎంపీపీ భాగవత్ శాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, ఉర్దూ ఘర్ గర్ చైర్మన్ అన్వర్ పాషా, జెఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవిఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సెప్టెంబర్ 15(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో టిటిడబ్ల్యు ఆర్ జె సి గురుకుల పాఠశాల నందు జరిగిన ఎస్ జి ఎఫ్ గేమ్స్ గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక ఎంఈఓ కిసరి లక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అలాగే గెలుపొందిన వారు సంతోషపడటం సహజమని ఓడిపోయిన వారు బాధపడద్దని నేటి ఓటమి రేపు గెలుపుకు చిహ్నం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరగా త్వరలోనే మంజూరు చేస్తానని ఎంఎల్ఏ సభా ముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు ఎంపిపి సోయం ప్రసాద్ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు ఎండిఓ నాగేశ్వరరావు ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ అలీ మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ పగడాల రాంబాబు కో ఆప్షన్ సభ్యులు బుడే బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ యార్లగడ్డ బాబు పానుగంటి చిట్టిబాబు దమ్మపేట ఎస్సై రవికుమార్ క్రీడాకారులు గురుకుల పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు

# సీఎంపీఎఫ్ సమస్యలు సమన్వయంతో పరిష్కరిదాం

## జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్



**మణుగూరు, సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** జిఎం కార్యాలయ సమావేశ మందిరం నందు శుక్రవారం నాడు బొగ్గు గనుల భవిష్య నిధి త్రైపాక్షిక సమన్వయ సమావేశ కార్యక్రమం జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ భవిష్య నిధి లెక్కలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల వారిలో ఆర్థిక అండ ఉన్నదన్న ధైర్యం కలుగుతుంది అన్నారు. జీతభత్యాలతో కుటుంబ భాధ్యతలు తీర్చుకొని శేష జీవితం సుఖశాంతులతో గడపడానికి మాజీ సింగరేణియులకు బొగ్గు గనుల భవిష్య నిధి ప్రధాన ఆధారం కాబట్టి భవిష్య నిధి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా సిఎంపిఎఫ్ అధికారులు సత్వర చర్యలు చేబట్టడం ఎంతో అభినందనీయం. 2022-23 సంవత్సరంకు చెందిన ఆడిట్ షీట్ త్వరగా పూర్తి చేసి సిఎంపిఎఫ్ ఖాతాలు ఉద్యోగులకు తెలుపవలసినదిగా కొరడమైనది. అలాగే ఇతర ఏరియాల నుంచి బదిలీ పై వచ్చిన ఉద్యోగులకు ఖాతాలు అప్డేట్ చేయవలసినదిగా కోరడమైనది. పదవి విరమణ పొందిన ఉద్యోగాల సిఎంపిఎఫ్, పెన్షన్ త్వరగా సిటిల్మెంట్ చేయవలసినదిగా కోరడమైనది.ఈ సిఎంపిఎఫ్ చీటీల లెక్కల జాబితా తయ్యారి లో తమ వంతు సహకారం అందించిన కొత్తగూడెం సిఎంపిఎఫ్ అస్సిస్టెంట్ కమిషనర్ కనకమ్మ ఇంకా వారి సిబ్బంది డి సీతారాం నాయక్ కి అలాగే పర్సనల్ డిపార్ట్మెంట్ మరియు ఫీనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులను, ఉద్యోగులను ప్రత్యేక అభినందనలు తెలియజేస్తు 2022-23 సంవత్సరపు యొక్క వివి స్టేట్మెంట్ త్వరగా ఇచ్చినట్లైతే 2022-23 సంవత్సరమునకు చెందిన సిఎంపిఎఫ్ ఖాతాలు అప్డేట్ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్ ఓ టు జిఎం వీసం కృష్ణయ్య, ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్: అధికారులు టి లక్ష్మీపతి గౌడ్ , శ్రీనివాస దారి , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , సిఎంపిఎఫ్ అస్సిస్టెంట్ కమిషనర్ సిబ్బంది డి సీతారాం నాయక్, టిబిజికెఎస్ యూనియన్ నాయకులు వి ప్రభాకర్ రావు, ఏఐటియూసి యూనియన్ నాయకులు వై రాంగోపాల్ , ఐఎన్టీయూస్ యూనియన్ నాయకులు జాన్, సిఐటియూ యూనియన్ నాయకులు ప్రసాద్, హెచ్ఎంఎస్ యూనియన్ నాయకురాలు కోడిపల్లి శ్రీలత, బిఎంఎస్ యూనియన్ నాయకులు భూక్య కిషన్, డిజిఎం (ఫైనాన్స్) అనురాధా, డివై.ఎఫ్ఎం రమేశ్ , డివై.పిఎం పిబి అవినాష్ , సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, ఎండి మదార్ సాహెబ్, సీనియర్ ఐటి ప్రోగ్రామ్మర్ సాయిల సురేశ్ , సీఎం పిఎఫ్ కార్యాలయ సిబ్బంది బి.సీతారాం, మురళీకృష్ణ, నరహరి, మధు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై నిర్బంధం ఖండించిన సాబీర్ పాషా



**అశ్వాపురం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** అశ్వాపురం: అంగన్వాడీల సమ్మె 5వ రోజు భాగంలో సమ్మెకు మద్దతు సంఘీభావం తెలిపిన, సిపిఐ జిల్లా కార్యదర్శిఎస్కే షాబీర్ పాషాఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడీల సమ్మెను విచ్చలనంచేస్తూ స్వయానా జిల్లా కలెక్టర్ అన్ని గ్రామాల అంగన్వాడి సెంటర్లో తాళాలు పగలగొడుతూ అలాగే, సిడిపిఓ కొంతమంది అధికారులు అంగన్వాడీల సమ్మె ఐదో రోజుకు చేరుకున్నప్పటికీ అసలు అంగన్వాడీలు సమ్మెకు దిగలేదు సమ్మె చేయట్లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి తీరును మానుకోవాలని, ప్రభుత్వానికి ఏ ప్రభుత్వ ఉద్యోగి అందించని సేవలు అంగన్వాడి సిబ్బంది అందిస్తున్నారని, ఇలాంటి సిబ్బందిపట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, బీమా, పెన్షన్ సదుపాయాలు ఇతర శాఖల మాదిరిగా ఇచ్చే సర్వీస్ క్రమబద్ధీకరించాలి అని, వేసవి సెలవులు, సబ్సిడీ గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని ఇచ్చిన హామీ ఒక్క అడుగుకూడా ముందుకు పడలేదని విమర్శించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు సకల సౌకర్యాలు కల్పిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో పనిభద్రతా లేని దుస్థితి నెలకొందున్నారు, నెలల తరబడి వేతనం కోసం బిల్లుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరం శ్రీలత, హంసవేణి, సాహితీ, రాయల భారతి, కళావతి, సుశీల, ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, ఏఐటీయూసీ అశ్వాపురం మండల కార్యదర్శి రాయపూడి రాజేష్,సిపిఐ అశ్వాపురం మండలం సహాయ కార్యదర్శులు ఈనపల్లి పవన్ సాయి, అక్కెనపల్లి నాగేంద్రబాబు, ఇరుగు శ్రీకాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు..

# భద్రాద్రి కి 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



**భద్రాచలం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భద్రాచలం పట్టణాభివృద్ధి కోసం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దానికి గాను చర్ల రోడ్డులోగల బిఆర్ఎస్ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలానికి 5 కోట్ల నిధులని తీసుకురావడంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖ,ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కృషి ఎంతో ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎన్నోఅభివృది ఫలాలు పార్టీ కార్యకర్తలకు,ప్రజలకి అందేవిధంగా కృషిచేయాలని రాష్ట్ర, పట్టాణం,పల్లె లు అభివృద్ధి అనేది జరిగితే అది కెసిఆర్ ద్వారే జరుగుతుందని,కార్యకర్తలను ఉద్దేశించే అన్నారు.సమావేశ అనంతరం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు,ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్,చింతాడి చిట్టిబాబు, ఎండీ నవాబు,నర్ర రాము,కార్యదర్శి బొంబొతుల రాజీవ్, దుర్గగుడి చైర్మెన్ చింతాడి రామకృష్ణ, దిశా కమిటీ మెంబెర్ లకావత్ వెంకటేశ్వర్లు, అభయ ఆంజనేయస్వామి గుడి చైర్మెన్ తాళ్ల రవికుమార్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీను, కార్యదర్శి కాపుల శ్రీను, డివిజన్ యూత్ నాయకులు లోకేష్, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, మాచినేని భాను,వార్డ్ మెంబెర్ మామిళ్ళ రాంబాబు, మహిళా అధ్యక్షురాలు జాస్తి గంగా భారతి, పిట్టల లక్ష్మి కాంతం, ములకలపల్లి మాదిరి పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 17న జరిగే విజయభేరి సభను విజయవంతం చేయండి

## – టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 15 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, ఈ నెల 17 ఆదివారం హైద్రాబాదు తుక్కుగూడలో జరుగు విజయభేరి సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి ఆద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారని, ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ప్రతి ఒక్క నియోజకవర్గం నుండి ప్రతి పట్టణ,మండలలు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్ టియుసి నాయకులు, మహిళ నాయకురాళ్ళు, కాంగ్రెస్ అనుబంధ సంస్థలు తుక్కుగుడ విజయభేరి సభకు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిబ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి,మైనార్టీ పట్టణ అధ్యక్షురాలు జేరిన కలిపాక సత్యనారాయణ,పట్టణ అధ్యక్షురాలు వాలి,మాలోత్ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్,నాగేందర్, చంద్రకళా తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంఎల్ఏ పొదెం వీరయ్య



**భద్రాచలం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభ విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు .అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చుకునేందుకు తెలంగాణ బిడ్డలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హైదరాబాద్ లోని తుక్కగుడాలో జరిగే విజయభేరి సభకు హాజరై సభను విజయవంతం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది.

# ఎమ్మెల్యే రేగా కాంతారావు పై కాంగ్రెస్ నాయకుల విమర్శలు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,యారం నాగిరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దమ్ము దమ్ము అని మాట్లాడే దమ్ము లేని నాయకా పినపాక ఎమ్మెల్యే.. పక్క నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా(ఎమ్మెల్యే) నాయకురాలు పినపాక నియోజకవర్గం లో ప్రైవేట్ కార్యక్రమాలు కి హాజరైతేనే గాభర గాభర అయిపోతున్నావ్...నీ దమ్ము ఇంతేనా? హుజురాబాద్ హీరోలా, మునుగోడు మొనగాడిలా రాజీనామా చేసి పార్టీ మారే దమ్ము లేని నువ్వు, ఎప్పుడూ ప్రజల కోసం తపిస్తూ, ప్రజల మధ్యనే ఉంటూ, జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేసిన సీతక్క పై కామెంట్ చేయడం నీ రాజకీయ పరిణితికి నిదర్శనమని విమర్శించారు. ఇంకోసారి జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి సీతక్క పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నీ రాజకీయ భవిష్యత్తు రెండు నెలల్లో ముగిసిపోతుందన్న విషయం గుర్తు పెట్టుకొని మసులుకోవాలని హితవు పలికారు.

# బలిజలను ఓబీసీలో చేర్చాలి

## – రాష్ట్ర ప్రతిని కలిసిన బలిజ సంఘం నాయకులు

**తొర్రూరు, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** బలిజలను కేంద్ర ప్రభుత్వ ఓబిసి జాబితాలో చేర్చాలని వీరశైవ లింగాయత్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ కోరారు. దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్, ఇతర బలిజ సంఘ నాయకులు శుక్రవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.సంఘ నాయకులతో కలిసి సోమేశ్వర్ పలు సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకువచ్చారు. సోమేశ్వర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ లను బీసీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. అప్పటి నుండి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో వీరశైవ లింగాయత్ లు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా లబ్ది పొందుతున్నారన్నారు. కేంద్ర ఓబీసీ జాబితాలో బలిజ కులానికి చోటు లేనందువల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఓబీసీ కొరకు తీవ్ర ప్రయత్నాల్లో భాగంగా రెండు పర్యాయాలు జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున మహాధర్నా, దీక్షా కార్యక్రమాలు చేపట్టామన్నారు. బలిజలను కేంద్ర జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ



నివేదిక ప్రకారం ఎన్సీబీసీ ప్రతినిధులుఈ రెండు పర్యాయాలు విచారణ చెపట్టారని గుర్తుచేసారు. జాతీయస్థాయిలో రిజర్వేషన్ లేకపోవడం వల్ల విద్యా, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామన్నారు. రిజర్వేషన్ లేకపోవడం వల్ల బలిజలకు నీట్, కేంద్రీయ, నవోదయ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు అందని ద్రాక్షగా మారాయన్నారు.బలిజ సంఘ నాయకుల విజ్ఞప్తిని క్షుణ్ణంగా విన్న రాష్ట్రపతి బలిజ కులాన్ని కేంద్ర జాబితాలో చేర్చే అంశంపై ప్రధాని, కేంద్రమంత్రివర్గంతో చర్చిస్తానని... జాబితాలో చేర్చే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తానని రాష్ట్రపతి హామీనిచ్చారు.

# బీజేపీ ఓడించి దేశాన్ని రక్షించుకోవాలి

## పారదర్శకంగా దళిత బంధు అమలు చేయాలి

## అక్టోబర్ 2నుండి కెవిపిఎస్ ఆవిర్భావ వారోత్సవాలు

## కెవిపిఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు

**మహబూబాబాద్, సెప్టెంబర్ 15(మనం న్యూస్):** గత పది ఏండ్లలో బీజేపీ అనుసరించిన మనువాద విధానాల ఫలితంగా దళితుల్లో అభద్రత పెరిగిందని బీజేపీ ని ఓడించి దేశాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు .శుక్రవారం మహబూబాబా ద్ పెరుమాండ్ల జగన్నాధం భవన్ లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం వహించారు. ఈ సమావేశానికి స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.బీజేపీపాలిత రాష్ట్రాల్లో దళితులకు ఏమాత్రం రక్షణ లేదన్నారు. దళితులపై 300రేట్లు దాడులు పెరిగాయన్నారు. ఒక్క 2021సం. లోనే 50.900 దాడులు జరిగినట్లు చెప్పారు. కేంద్ర నేర నిరోధక శాఖ గణాంకాల లో వివరాలు ఉన్నాయన్నారు, రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు బి ఆర్ ఎస్ బందుగా మార్చిందని చెప్పారు. ఒకే యూనిట్ ని10మందికి పంచుతున్నారని దళిత బంధు లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నారని చెప్పారు. అధికారుల ద్వారా అమలు చేయాల్సిన దళితబంధు ఎమ్మెల్యే ల ద్వారా అమలు చేయడం వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. పారదర్శకంగా గ్రామ సభలు పెట్టి లాటరీ ద్వారా ఎంపిక చేయాలన్నారు .ఢిల్లీ కేరళ తమిళనాడు రాష్ట్రాల తరహాలోనే మన రాష్ట్రంలో దళిత, గిరిజనులకు 300యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 342 జి వో ప్రకారం దళిత గిరిజనులకు 101 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆ జీవో ను అమలు చేయకపోవడం వల్ల దళితులు భారీగా నష్టపోతున్నారన్నారు, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో దళిత




లబ్దిదారులు ఉచిత విద్యుత్ పొందలేక పోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ, కేరళ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మాదిరిగా 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా101యూనిట్ల నుండి 300 యూనిట్స్ కు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 10నుండి గ్రామాల్లో సర్వేలు,సెప్టెంబర్ 20నుండి 25మధ్య మండల విద్యుత్ ఆఫీసు ల వద్ద ధర్నాలు సెప్టెంబర్29న జిల్లా విద్యుత్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కెవిపిఎస్ ఏర్పడి 25 ఏండ్లు నిండుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 9 వరకు కెవిపిఎస్ ఆవిర్భావ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామగ్రామాన కేవీపీఎస్ జెండాలు ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో కేవిపియస్ జిల్లాప్రదాన కార్యదర్శి డి రామ్మూర్తి జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య చీపిరి యాకయ్య జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ వెంకన్న కురంది సురేష్ నూనె శ్రీనివాస్, చుక్క అశోక్ , ప్రశాంత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17,న జరిగే విజయ భేరి సభ ను విజయ వంతం చేయండి

## కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** సెప్టెంబర్ 17,న హైదరాబాద్ తుక్కుగూడ లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భం గా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న విజయ భేరి సభ ను విజయ వంతం చేయాలని టిపిసిసి సభ్యురాలు,పాలకుర్తి నియోజక వర్గ నాయకురాలు ఝాన్సీరెడ్డి,పాలకుర్తి నియోజక వర్గం ప్రజల కు, కాంగ్రెస్ కార్యకర్తల కు, నాయకుల కు పిలుపు నిచ్చారు విజయ భేరి సభ కు పాలకుర్తి నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున పది వెయ్యిల మంది కి పైగా తరలిరావాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రైతు,ఎస్



సి,ఎస్ టి డిక్లరేషన్ విడుదల చేసిందని,అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయమని,సెప్టెంబర్ 17,న విజయ భేరి సభ తో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం పూరించబోతున్నది అని, రాబోయే ఎన్నికల లో తెలంగాణ రాష్ట్రం లో,పాలకుర్తి నియోజక వర్గం లో కాంగ్రెస్ జెండా,ఎగరడం,ఖాయమన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**పెద్దవంగర, సెప్టెంబర్ 15, (మనం న్యూస్):** మండలంలో పత్తి పంటను జిల్లా వ్యవసాయ అధికారి భూక్య చత్రు నాయక్ పరిశీలించారు, శుక్రవారం రోజున మండలంలోని వడ్లకొత్తపల్లి గ్రామంలో పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి



చత్రునాయక్ పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని గ్రోమోర్ తో పాటు మండల కేంద్రంలో ఉన్నటువంటి ఫెర్టిలైజర్ షాపులను పరిశీలించిన సందర్భంగా చత్రు నాయక్ మాట్లాడుతూ రైతుల పంటలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని, ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డుతో మాత్రమే ఎరువులను తీసుకోవాలని సూచించారు, అనంతరం ఎస్బిఐ బ్యాంకును సందర్శించి ప్రభుత్వం చేసిన రుణమాఫీ గురించి ఆరా తీశారు , రుణమాఫీ పొందిన రైతులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు,



# యువత ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి

**మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** యువత ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులోని హైమా గార్డెన్స్ లో నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని నమోదు, మార్పులు, చేర్పులు పరిశీలించారు. యువత ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డి.ఎస్.పి సత్యనారాయణ వారి ఓటు నమోదు చేయించుకున్నారుఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ శ్రీలక్ష్మి , బిక్కి వెంకటేశ్వర్లు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో జరిగిన టెట్ పరీక్షలు: కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, సెప్టెంబర్, 15(మనం ప్రతినిధి):** జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ను సజావుగా ప్రశాంత వాతావరణం లో జరిగినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.శుక్రవారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఫాతిమా హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.జిల్లాలో టెట్ పరీక్ష రాసేవారు 7087 మంది ఉన్నారని, ఉదయం జరిగే పేపర్–1 పరీక్ష వ్రాసే 3,845 అభ్యర్థులకు 17 కేంద్రాలు ఏర్పాటు చేయగా 628 గైర్హాజరు కాగా 3217 మంది పరీక్షలు వ్రాయగా 83.66 శాతం నమోదు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం జరిగే పేపర్–2 పరీక్ష వ్రాసే 3,242 అభ్యర్థులకు 15 కేంద్రాలు ఏర్పాటు చేయగా 227 మంది గైర్హాజరు కాగా 3015 మంది పరీక్షలు వ్రాయగా 92.95 శాతం నమోదు అయినట్లు తెలిపారు.కలెక్టర్ వెంట రాష్ట్ర టెట్ పరిశీలకులు జాని రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, నరసింహ స్వామి, ఖుర్షీద్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనిఅంగన్వాడీ టీవీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ( సీఐటీయ- ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ లో సమ్మెనిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్ మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత 5 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే, సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే అంగన్వాడీ ఉద్యోగులను రేచ్చగొట్టే విదంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేకుంటే సమ్మె తీవ్రంగా ఉంటుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హే చ్చరించారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్ కు 10 లక్షల రూపాయలు చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకురాలు స్నేహబిందు సీఐటీయు ఎల్ ఆర్ ఈశ్వరి ఏఐటీయూసీ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు బాగు పడతాయి అని అనుకున్నాం.కానీ నేటికీ ప్రభుత్వం మా బాధలు పట్టించుకోవడం లేదు.మమ్మల్ని అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేలు, గ్రాడ్యూటీ చెల్లించాలి. పీఫ్, ఈ ఎస్ఐ మరియు రూ,,10 లక్షల ప్రమాద భీమ సౌకర్యాలు కల్పించాలి. ఆన్లైన్ పని విధానం రద్దు చేయాలి. జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలి. రిటైర్ మెంట్ టీచర్లకు రూ,10 లక్షలు, ఆయాలకు రూ,5 లక్షలు చెల్లించాలి. మా సెంటర్ తాళాలు పగలగొట్టొద్దని ఒక వేళ ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మా సమ్మె ను ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ నిరవధిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి మరియు డివిజన్ కార్యదర్శి సూర్యకుమార్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసం దుర్గారావు, అంగన్వాడి యూనియన్ నాయకలు మంగ,ఆండాలు, వీరలక్ష్మి, శివకుమారి, పద్మ, అనురాధ, సౌమ్య ,మరియా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను సకాలంలో అందించాలి

## --జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్



**దంతాలపల్లి, సెప్టెంబర్15 (మనం న్యూస్):** మండలంలోని ఫర్టిలైజర్స్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి చెత్రు నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భనలో భాగంగా ఫర్టిలైజర్ డీలర్లకు తగు సూచనలు చేయడం జరిగింది రైతులకు ఎరువులు ఆధార్ పైనే అమ్మాలి రైతులకు సరిపడా యూరియా ఎరువులు అందుబాటులో గలవు అని మండల రైతులకు తెలియజేయడం జరిగింది,రైతులకు అసౌకర్యం కలుగకుండా పార్టిలైజర్ యాజమాన్యాలు చూసుకోవాలని అన్నారు,సకాలం లో రైతులకు ఆధార్ కార్డులు పై ఎరువులను తీసుకోవాలని సూచించారు

# అనుమతి తోనే వినాయక విగ్రహాలు పెట్టాలి...

## –దంతాలపల్లి ఎస్ఐ రమేష్ బాబు



**దంతాలపల్లి సెప్టెంబర్15(మనం న్యూస్) :** అనుమతి తీసుకున్న తర్వాతే వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఎస్సై రమేష్ బాబు తెలియజేసారు శుక్రవారం విడుదల చేసిన ప్రకటన లో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేయునది ఏమనగా,వినాయక చవితి సందర్భంగా వినాయకుని విగ్రహాలు పెట్టాలని అనుకున్న వారు తప్పనిసరిగా వారు విగ్రహం పెట్టే స్థలం యొక్క యజమాని తో పర్మిషన్ పొంది మరియు కరెంటు డిపార్ట్మెంట్ వారితో పర్మిషన్,అదేవిధంగా పోలీస్ వారి పర్మిషన్ కూడా పొందవలసి ఉంటుందని తెలిపారు.

# భర్త చేతిలో భార్య హతం

## –కుమ్మరికుంట్ల గ్రామంలో దారుణం
## –సి ఐ సత్యనారాయణ, ఎస్ఐ రమేష్ బాబు పంచనామా
## – పోస్టుమార్టం నిమిత్తం మహబూబాద్ హాస్పటల్‌కు మృతదేహం తరలింపు



**దంతాలపల్లి, సెప్టెంబర్15(మనం న్యూస్) :** మండలం కుమ్మరికుంట్ల గ్రామం లో శుక్రవారం దారుణ సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తండా సత్తయ్య-రంగమ్మ దంపతులు కాపురం ఉంటున్నారు .గురువారం రాత్రి భర్త చేతిలో రంగమ్మ(60) దారుణ హత్యకు గురి అయింది. భర్తగత ఏడూ సంత్సరాల క్రితం మానసిక పరిస్థితి బాగులేక హాస్పటల్ లో వైద్యం చేపించుకున్నాడు. మాములు స్థితి లోకి వచ్చిన తర్వాత దంపతులు ఇద్దరు అన్యోన్యంగా జీవిస్తున్నారు. ఈ మధ్య కాలం లో సత్తయ్య మద్యం తాగుతూ మానసిక స్థితి మల్లి బాగుండడం లేదు. గురువారం రాత్రి మద్యం తాగి వచ్చినా సత్తయ్య ఇంట్లో ఉన్న భార్య రంగమ్మ తో వివాదదం పెట్టుకొని సుత్తి తో తలపై, బలంగా విచక్షణ రహితంగా, మెడబాగం కొట్టి హతమార్చాడు. దుప్పట్లో మడత పెట్టి మంచం పక్కనే మృతి దేహం ని ఉంచాడు. చుట్టుపక్కల వాళ్ళు అడిగి తే ఏమో ఎటువైపోయింది అంటూ సమాధానం చెప్పడం తో అనుమానం వచ్చిన చుట్టూ పక్కల ప్రజలు ఇంట్లోకి వెళ్లి చూడగా రంగమ్మ విగత జీవిగా కనిపించింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురైనారు, స్థానికులు పోలీస్ లకు సమాచార ఇవ్వడంతో తొర్రుర్ సి ఐ సత్యనారాయణ, దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతు రాలికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలియవచ్చింది.



# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

## సిఐ బాలాజీ వరప్రసాద్



**మణుగూరు, సెప్టెంబర్ 15 (మనం న్యూస్) :** మణుగూరు మండలం రాజీవ్ గాంధీనగర్ ఏరియాలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వఉంచిన 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని మణుగూరు డీఎస్పీ రాఘవేందర్ రావు ఆధ్వర్యంలో మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్ సిబ్బంది తో కలిసి పట్టుకున్నారు. అనంతరం బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినా, అక్రమంగా తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

## చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ నీ తిప్పికొట్టిండి
## – సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్



**కురవి సెప్టెంబర్ 15 (మనం న్యూస్):** వెట్టి చాకిరీ వ్యతిరేకంగా,దున్నేవారికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమునిస్తులదని, దీనీకి మతరంగు వేయడానికి బీజేపీ చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి శాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్స వాల సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్కే. మాల్సూర్ అధ్యాక్షతన జరిగిన సభకు ఆయన ముఖ్య వక్త గా హాజరై మాట్లాడారు.1946-51 మధ్య సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాలలో ఒకటిగా గుర్తింపు వచ్చిందని చెప్పారు.హిందూ భూస్వాములు ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెడ్తుండగా అన్ని కులాల,మతాల ప్రజల్ని సాయుదులు గా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటం వల్ల 10లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకోగలిగారు. ఈ సుదీర్ఘ పోరాటం లో 4 వేల మంది ప్రాణాలు త్యాగం చేశారని గుర్తుచేశారు. 10వేల గ్రామాలు విముక్తి అయ్యాయని పేర్కొన్నారు.ఆనాటి పోరాట ఘటనలకు,బీజేపీ మతం రంగు వేయాలని చూస్తున్నాయని, వాటిని ఆపేసి, ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం పై శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఈ పోరాటం ద్వారానే ప్రజలు స్వేచ్ఛగా తిరగడానికి, సాగు చేసుకుంటున్న భూములకు సాధించారు అని అన్నారు . ఎర్రజెండా పోరాట ఫలితంగా నేడు ప్రజలు అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మల్లేడే కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్,ఆమెడ్ నాగయ్య, పిట్టల వెంకన్న, ఎస్డే ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం ముసుగులోని అసాంఘీక శక్తులపై మరో ఉద్యమం

**పవిత్రమైన జర్నలిజాన్ని కాపాడుకుందాం**
**జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా అక్టోబర్ 2న ఆందోళనలు**
**అధికారంతో అంటగాకే యూనియన్లకు మనుగడ లేదు**
**టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ**
**ఐజెయూలో భారీ చేరికలు**







**ఖమ్మం,సెప్టెంబర్ 15(మనం న్యూస్) :** పవిత్రమైన జర్నలిజం ముసుగులో పాత్రికేయ వృత్తి గౌరవాన్ని భంగం కలిగించే అసాంఘీక శక్తులకు తగిన గుణపాఠం చెప్పేందుకు మరో ఉద్యమం చేపట్టాల్సిన తరుణం అసన్నమైందని టియుడబ్ల్యు జె (ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యు జె ఐజెయు జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నాడు పోలీసులు అంటే భయపడే వారని ,ఇప్పుడు జర్నలిస్టుల అంటే భయపడే రోజులు వచ్చాయన్నారు.దీనికి ప్రధాన కారణం కొంతమంది అసాంఘీక శక్తులు మీడియా ముసుగు లో చేస్తున్న అరాచకాలు వృతినే నమ్ముకున్న నిజమైన జర్నలిస్టులకు అపవాదు వచ్చేవిధంగా తయారైందన్నారు.రెండు రోజుల క్రితం ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో 9మంది ముఠా జర్నలిస్టుల పేరుతో ఒక రైస్ మిల్లు యజమానిని బెదిరింపులకు గురిచేసిన సంఘటన జర్నలిస్టు వృతికే కళంకంగా మారిందన్నారు.ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో నిత్యం చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి అసాంఘీక శక్తులను నిరోదించకపోతే సమాజంలో జర్నలిజం వృతి మరింత భ్రష్టు పడే ప్రమాదం ఉందన్నారు.గతంలో ఒక ఊరు నుంచి జర్నలిస్ట్ పుట్టితే ఆ ఊరికి ఎంతో మెలు జరుగుతుందని ప్రజలంతా భావించే వారు కాని ఇప్పుడు జర్నలిస్టు వస్తున్నారంటే ప్రజలంతా పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.హైద్రాబాద్ లో గాని జిల్లా కేంద్రాల్లో గాని విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటే నిర్వహకులు భయపడే పరిస్థితి నేడు దాపురించిందన్నారు.నిజమైన మీడియాను బ్రతికించేందుకు మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసమే కాదు మీడియా రంగాన్ని దెబ్బతే వాళ్ళపై కూడా ఉద్యమించకతప్పదన్నారు. పవిత్రమైన పాత్రికేయు వృతిని ఆగౌరవ పర్చే శక్తుల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అనేక కార్యక్రమాలను తీసుకరావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

**అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా ఆందోళనలు**

జర్నలిస్టుల హక్కులు,సమస్యలపై అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా ఆందోళన చేసేందుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునిచ్చిందని ఆరోజు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని విరాహత్ అలీ పిలుపు నిచ్చారు పాత్రికేయులకు న్యాయస్థానం అయిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఎత్తివేసేందుకు, వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలని పాట్నాలో జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందన్నారు. జర్నలిజంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలనే ఉద్దేశ్యంతో రానున్న అక్టోబర్ 14న జాతీయ స్థాయిలో మహిళ సదస్సును ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు.రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని,హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇటివల రాష్ట్ర కమిటి ఇచ్చిన పోస్టు కార్డు ఉద్యమానికి మంచి స్పందన లభించిందని సుమారు పదివేల పోస్టుకార్డులు ప్రగతి భవనం కు చేరాయన్నారు.త్వరలో మారోరూపంలో ఉద్యమకార్యచరణకు పిలుపు నివ్వడం జరుగుతుందన్నారు.ఇళ్ళ స్థలాల విషయంలో స్థానిక ఎమ్మెల్యేలపై వత్తిడి పెంచాలని, వారి చొరవ వల్లనే సాధ్యం అవుతుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 2600మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు,డబుల్ బెడ్ రూం ఇళ్ళు దక్కాయన్నారు.2018 వరకు జర్నలిస్ట్ హెల్త్ కార్డులు అద్భుతంగా పనిచేశాయని,ఆ తరువాత నుంచి కార్పోరేట్ ఆసుపత్రులు పట్టించుకోవడం లేదని అయితే త్వరలో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకు మెరుగైన నూతన హెల్త్ కార్డు విధానంను తీసుకరాబోతున్నారని ఈవిషయాన్ని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు తమ యూనియన్ ప్రతినిధి బ్రంధానికి హామి ఇచ్చారన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఈ కొత్త స్కింను ప్రకటించే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు హైల్త్ స్క్రినింగ్ క్యాంపులు ప్రభుత్వం నిర్వహించబోతుందన్నారు.అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్థలో ఫీజు రాయితీ కోసం డి ఇ వోలతో సర్క్యులర్ ను జారీ చేయించడం కంటే ప్రభుత్వం నుంచి జి వో జారీ చేయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి పెంచుతామన్నారు.

**అధికారంతో అంటగాకే యూనియన్లకు మనుగడ లేదు**

అధికారంతో అంటకాగే ఏ ట్రేడ్ యూనియన్ అయినా,ఉద్యోగ సంఘాలు అయినా మనగడ సాగించలేవని ఆయన విరహాత్ అలీ అన్నారు.భజన సంఘాలు పదవుల కోసం ప్రాకులాడుతాయే తప్పా జర్నలిస్టుల హక్కుల కోసం కోట్లాడలేవన్నారు.60ఏళ్ళ చరిత్రలో తమ యూనియన్ కు పోరాటాలు,ఉద్యమాలు,త్యాగాల చరిత్ర ఉందే తప్ప ఏనాడూ కూడా ప్రభుత్వాలకు తొత్తులుగా ఉండలేదు,పదవులకోసం ప్రాదయేపడ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కొంతమంది దుర్బిదితో కొత్త దుకాణాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ పదవులకోసం సాకిలా పడ్డారన్నారు.జర్నలిస్ట్ వృతిని నమ్ముకొని,సామాజీక స్పృహ కలిగిన 13వేల మంది సభ్యులు కలిగిన నిరంతరం పోరాటపటిమ కలిగిన టియుడబ్ల్యుజె గతంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా ఎన్నో సంక్షేమపథకాలను సాధించుకున్నామన్నారు.భారత దేశంలోనే అత్యధిక స్థాయిలో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘంగా మన యూనియన్ కు గుర్తింపు ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 50వేల మంది కి అక్రడేషన్లు ఉంటే ఒక తెలుగు రాష్ట్రాల్లోనే 50వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లను సాధించన ఘనత కూడా తమ సంఘానికే దక్కుతుందన్నారు.30 ఏళ్ళ క్రితం పత్రికయజమానులు తమ పత్రికలో పనిచేసే విలేఖర్లను పాలేర్లకంటే హినంగా చూసే రోజుల్లో కనీసం పత్రిక నుంచి గుర్తింపు కార్డును జారీ చేయడానికి కూడా ఇస్టపడని రోజుల్లో గ్రామీణ విలేఖర్లను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని అనాడు ఉద్యమించిన ఫలితంగానే 1996లో సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ విలేఖర్లకు అక్రిడేషన్లు ఇవ్వడానికి అంగికరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.గ్రామీణ విలేఖర్ల కోసం ఉద్యోగ భద్రత కోసం పోట్లాడి వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని తీసుకొచ్చిన చరిత్ర కూడా తమ యూనియన్ కే ఉందన్నారు. లేబర్ కోర్టు ద్వారా ఎంతో మంది మండల విలేఖర్లకు పత్రికయజమాన్యం ద్వారా నష్టపరిహారం ఇప్పించిన ఘనత తమదేనన్నారు.జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర రాజధానిలో ఐదువేల మంది జర్నలిస్టుతో గర్చించడంతో పాటు గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించి జంతర్ మంతర్ వద్ద భారీ వర్షంలో కూడా ధర్నా చేసి అనాటి ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై మొరపెట్టుకోవడం జరిగిందన్నారు.భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం ,కనీస మౌళిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తుంటామని విరహాత్ అలీ ప్రకటించారు.

**హక్కుల కోసం పోరాడిందే ఐజేయునే : రాంనారాయణ**

ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి ఎన్నో విజయాలు సాధించిన టియుడబ్బ్యుజె ఇళ్ళ స్థలాల కోసం అదే పటిమతో ముందుకు వెళ్తుందన్నారు సమాజసేవలో నిమగ్నం అయిన జర్నలిస్టుల్లో అత్యధికులు నిరుపేద కుటుంబాల నుంచే విచ్చిన వారేనని వారికి తాము గొంతమ్మ కోర్కేలు కోరకుండా ఉండటానికి గూడును మాత్రమే కోరుకుంటున్నాయన్నారు.చాలా జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రత్యేక చోరవ తీసుకొని ఇళ్ళ స్థలాలు ఇప్పించారని, ఈ జిల్లాలో కూడా ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక జర్నలిస్టులు కూడా స్థానిక ఎమ్మెల్యేలపై వత్తిడి తీసుకరావాలని కోరారు. ఇప్పటికి మనం అందుకున్న ఫలాలు తమ యూనియన్ ఆధ్వర్యంలో సాధించికున్నవేనని ఆయన అన్నారు.

**టి జి ఎఫ్ నుంచి ఐజేయులో భారీ చేరికలు**

టిజెఫ్ ,ఇతర జర్నలిస్ట్ సంఘాల నుంచి పెద్ద ఎత్తున్న ఐజెయులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ సమక్షంలో చేరారు.ఇప్పటి వరకు టిజెఫ్ లో కీలకంగా పనిచేసి వారంతా ఖదీర్,దువ్వా సాగర్,కె.వి,పెంద్ర ఆంజయ్య,యాకేశ్ ,సంతోష్, నాగేందర్ రెడ్డి నేత్రత్వంలో వంద మంది ఐజెయులో చేరారు.ఈ సందర్భంగా కొత్తగా చేరిన వారికి సభ్యత్వ రశీదును అందజేసి కండువ కప్పి స్వాగతించారు. కొత్తగూడెం జిల్లా ఎబిఎన్ ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,సీనియర్ టిజెఎఫ్ నాయకుడు పుసులూరి రవి.టిజెఎఫ్ సీనియర్ నాయకుడు,ఖమ్మం ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ తాళ్ళూరి రమేశ్ పాటు సీనియర్ జర్నలిస్ట్ రాజేంద్ర ప్రసాద్,పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు దానకర్ణ,కొత్తగూడెం జిల్లా అక్రిడేషన్ కమిటి మెంబర్ ,ఎలక్రానిక్ మీడియా సెక్రటరీ, సిహెచ్ నర్సింహ్మారావు, అంజాద్ ,గోపి ,టి జెఎఫ్ కెమెరామెన్ అసోసియన్ జిల్లా కార్యదర్శి ఫయాజ్,ఉపాధ్యక్షులుఅయూబ్,శరత్, వివిధ మండలాలకు చెందిన దాదాపు 80మంది జర్నలిస్టులు ఐజెయు లో చేరారు.టియుడబ్ల్యు జె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు అతిధులను వేధికపైకి ఆహ్వానించగా, హెచ్ జె యు అధ్యక్షులు శంకర్ గౌడ్,జాతీయ కౌన్సిల్ సభ్యులు రవీంధ్ర శేషు,రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,మాటేటి వేణుగోపాల్,సామినేని మురారీ,ఖాదర్ బాబా,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,జఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి నల్లజాల వెంకట్రావ్ ,వి6ఖధీర్,దిశ సాగర్,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్,మామిడాల భూపాల్, కోశాధికారి అయ్యప్ప,ఎబిఎన్ శ్రీధర్,కెవి,జిల్లా కోశాధికారి శివానంద,నగర కమిటి అధ్యక్షులు మైసాపాపారావు,కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,ఇతర జిల్లా నాయకులు తాళ్ళూరి మురళీ,జనార్ధన చారీ,నామ పురుషోత్తం,సత్యనారాయణ,మేడి రమేశ్,యాకేశ్ ,సంతోష్,రామక్రష్ణ,జిల్లాకమిటి సభ్యులు యోగి,పోలంపల్లి నాగేశ్వర్ రావు,తాతా శ్రీనివాసరావు,నాగిరెడ్డి, దేవా, బహుదూర్ ,నాగరాజు,సి హెచ్ రమేశ్,కెమెరా మెన్ అసోసియేషన్ అధ్యక్షులు అలస్యం అప్పారావు,ఫోటోగ్రాఫర్ అసోసియేన్ నుంచి కమటం శ్రీనివాస్,మహిళా ప్రతినిధి మధు లత తదితరులు పాల్గొన్నారు.